# మున్నూరుకాపు భవన నిర్మాణానికి కృషి

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లిలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్ 13: పెద్దపల్లిలో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం పట్టణంలోని రంగంపల్లి ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో మున్నూరుకాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాసరి మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. సంఘ భవనానికి స్థలం కేటాయించిన ఆయనను కుల బాంధవులు ఘనంగా సత్కరించారు. గత పాలకులు మున్నూరుకాపులను పట్టించుకోలేదని ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నేను చిన్నప్పటి నుంచి వ్యవసాయం చేశానని, సాగులో కష్టనష్టాలు తెలుసన్నారు. మీరందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల పెద్దలు సర్పంచులు, ఎంపీటీసీలు ముక్త కంఠంతో దాసరిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్టేట్ మున్నూరు కాపు యూత్ కన్వీనర్ వివేక్ పటేల్ , జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు ఆకుల మహేందర్, జిల్లా జాయింట్ సెక్రటరీ ఉనుకొండ తిరుపతి, జిల్లా సెక్రటరీ కల్వల శ్రీనివాస్, జూలపల్లి, శ్రీరాంపూర్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నాడెం మల్లారెడ్డి, మాదాసు శంకర్, ఓదెల మండల అధ్యక్షుడు దేవేందర్ పటేల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు వరాల సంపత్ , పెద్దపల్లి మండలాధ్యక్షుడు గాండ్ల మల్లేశ్, నాయకులు గండు రంగయ్య, ఉప్పుశంకర్, డాక్టర్ వంగా రవీందర్, రాజన్న, ఢ్ల మల్లేశ్, భిక్షపతి, పెంచాల శ్రీధర్, పుదరి చంద్రశేఖర్, కొమిరిశెట్టి శ్రీకాంత్, నాంసాని సరేశ్, వినుకొండ సునీల్, ఆకుల చిరంజీవి, గాదం శ్రీనివాస్, ఆకుల పవన్ ,కొంత శ్రీనివాస్ ,జాపత్రి రాజు ,తోట శ్రీనివాస్ , కిషన్ ,ఉప్పు శ్రీనివాస్, దేవనంది కొమరయ్య, లక్కాకుల లింగయ్య, గుర్రాల వీరేశం, ఆకుల చిరంజీవి, రాయిశెట్టి కిషన్, పోరెల రాజేశం, తోట సంజీవ్, చింత పండు సంపత్ ,తోట కాంతయ్య, రాజు, మల్కా కుమారస్వామి ,బిరికెల ప్రభాకర్, తోట సంజీవ్, రాజేందర్, దాతు సదయ్య పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మున్నూరు కాపు కులస్థులు

# హత్య కేసులో ఒకరికి జీవితఖైదు

- మరొకరికి మూడేండ్ల జైలు

సిరిసిల్ల గాంధీ చౌక్, అక్టోబర్ 13: హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు, మరొకరికి మూడేండ్ల కఠిన కారాగారశిక్ష విధిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత శుక్రవారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. చందుర్తి మండలం రామారావుపల్లికి చెందిన లింగంపల్లి లింగయ్య(45) కొడుకు అనిల్ అదే గ్రామానికి చెందిన లింగంపల్లి రాజయ్య కూతురు ప్రియాంకను 2017లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. ప్రియాంక ప్రేమ వివాహం చేసుకోవడం ఇష్టంలేని రాజయ్య, కుటుంబ సభ్యులు లింగయ్య కుటుంబంపై ద్వేషం పెంచుకున్నారు. ఈ క్రమంలో 2 మార్చి 2018న తన ఇంటి ముందు కూర్చొని ఉన్న లింగయ్యపై రాజయ్య కొడుకు కిట్టు అలియాస్ వెంకటేశ్ గొడ్డలితో దాడి చేశాడు. చికిత్స కోసం లింగయ్యను దవాఖానకు తరలిస్తుండగా చనిపోయాడు. గొడవను ఆపే ప్రయత్నం చేసిన లింగయ్య తండ్రి పోచయ్యపై రాజయ్య కర్రతో దాడి చేశాడు. లింగయ్య భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు చందుర్తి సీఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు. మొదటి నిందితుడిగా కిట్టు అలియాస్ వెంకటేష్, రెండో నిందితుడిగా రాజయ్య, హత్యకు సహకరించిన మరో ఐదుగురిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు సీఎంఓ సిబ్బందితోపాటు కోర్టు కానిస్టేబుళ్లు తిరుపతి, లతీఫ్ 17మంది సాక్ష్యులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి శుక్రవారం కిట్టు అలియాస్ వెంకటేష్‌కు జీవితఖైదుతోపాటు రూ.వెయ్యి జరిమానా, రాజయ్యకు మూడేండ్ల కఠిన కారాగారశిక్షతోపాటు రూ.వెయ్యి జరిమానా విధించారు. మిగతా ఐదుగురిపై కేసును కొట్టివేస్తూ తీర్పుచెప్పారు.

## టీఆర్‌టీ ఆన్‌లైన్ ఉచిత శిక్షణ

- 18 వరకు దరఖాస్తుల గడువు పొడిగింపు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 13 : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో టీఆర్‌టీ (ఎస్‌ఏ, ఎస్జీటీ) ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు ఈ నెల 18 వరకు దరఖాస్తుల గడువు పొడిగించినట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా (జగిత్యాల, పెద్దపల్లి)కి చెందిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు సంబంధిత ధ్రువ పత్రాలతో బీసీ స్టడీ సర్కిల్‌లో నేరుగా లేదా స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 0878– 2268686 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# హమాలీలకు దసరా బోనస్



పెద్దపల్లి: హమాలీకి దసరా బోనస్ చెక్కు అందజేస్తున్న అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్‌లాల్

- 79 మంది హమాలీలు, ముగ్గురు స్వీపర్లకు చెక్కులు

పెద్దపల్లి, అక్టోబర్13: పెద్దపల్లి జిల్లా పౌర సరఫరాల సంస్థలో మండలస్థాయి స్టాక్ పాయింట్లలో పనిచేసే 79 మంది హమాలీలు, ముగ్గురు స్వీపర్లకు ప్రభుత్వం రూ. 6500 చొప్పున దసరా బోనస్ ప్రకటించింది. శుక్రవారం అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్‌లాల్ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో చెక్కులను పంపిణీ చేశారు. అలాగే రూ. 800 మిఠాయి కోసం అందించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ ఉన్నారు.

# ప్రవీణ్ హత్య కేసులో ఆరుగురి అరెస్ట్

- మూడు బైక్‌లు, ఆరు సెల్‌ఫోన్లు, 34 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 13: గోదావరిఖని మార్కండేయకాలనీలో ఈ నెల 9న హత్యకు గురైన ప్రవీణ్ మర్డర్ కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ గోదావరిఖని వన్‌టౌన్ ఠాణాలో వివరాలు వెల్లడించారు. భార్య కొచ్చెర లలితతో పాటు రామగుండం హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన మచ్చ సురేశ్, ఇందారపు సతీశ్, మందమర్రికి చెందిన నన్నపరాజు చంద్రశేఖర్, భీమ గణేశ్, మాసు శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశామని తెలిపారు. వీరి వద్ద మూడు ద్విచక్రవాహనాలు, ఆరు సెల్‌ఫోన్లు, 34 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. గోదావరిఖనిలో రియల్ ఎస్టేట్, బిల్డర్‌గా స్థిరపడ్డ ప్రవీణ్‌కు పట్టణంలోని ఓ మహిళలతో వివాహేతర సంబంధం ఏర్పడ్డది. దీంతో అతడి భార్య లలిత అతడిని అంతమొందించాలని నిర్ణయించుకున్నది. ప్రవీణ్ స్నేహితుడు మచ్చ సురేశ్‌తో కలిసి పథకం రచించింది. తన భర్తను హతమారిస్తే తన వద్ద ప్లాంట్‌ను సుపారీగా ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ క్రమంలో మచ్చ సురేశ్ తన స్నేహితుడు ఇందారపు సతీశ్, మందమర్రికి చెందిన మాస శ్రీనివాస్, అతడి ద్వారా భీమ గణేశ్, నన్నపురాజు చంద్రశేఖర్‌ను సంప్రదించారు. హత్యకు రెండురోజుల ముందు మచ్చ సురేశ్ కొచ్చెర లలిత వద్దకు వెళ్లి ఖర్చులకు కొంత డబ్బు కావాలని కోరగా తన వద్ద ఉన్న 34 గ్రాముల బంగారు గొలుసును ఇచ్చింది. ఈ క్రమంలో వీరు ఈ నెల9న బైక్‌లపై ప్రవీణ్ ఇంటికి చేరుకొని నిద్రిస్తున్న అతడిని గొంతు నులిమి, పాముతో కాటు వేయించి హత్య చేశారు.

# ₹49 లక్షలు పట్టివేత

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదు స్వాధీనం



పట్టుబడిన నగదును చూపుతున్న డీసీపీ

రాంనగర్/ రామగిరి/ జ్యోతినగర్/ మల్యాల/ ఓదెల అక్టోబర్ 13 : ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 10 విడుదల కాగా, అప్పటి నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. దాంతో యంత్రాంగం రంగంలోకి దిగింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 17 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలు చేస్తూ.. ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పట్టుకుంటున్నారు. మూడు రోజుల్లో ₹18,10,000 నగదును స్వాధీనం చేసుకోగా, శుక్రవారం సుమారు ₹49 లక్షల నగదును పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లాకేంద్రంలోని నగరంలోని తెలంగాణచౌక్‌లో తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న పవన్ కల్యాణ్ ₹16.69 లక్షలు పట్టుకున్నామని డీసీసీ రాజు, ఏసీపీ నరేందర్ తెలిపారు. అలాగే గాజుల శ్రీనివాస్ వద్ద ₹2.90 లక్షలు, అబ్బులు జబ్బర్‌ఖాన్ వద్ద ₹6లక్షలు స్వాధీనం చేసుకొని రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు చౌరస్తా వద్ద లక్కారం గ్రామానికి చెందిన గుర్రం మధుకర్‌రెడ్డి వద్ద ₹2లక్షల 53 వేల 460 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో చేపట్టిన తనిఖీల్లో నిరంజన్ వద్ద ₹15లక్షల 30వేల నగదును పట్టుకున్నారు. ఓదెల మండలం గుంపుల చెక్ పోస్ట్ వద్ద జమ్మికుంట నుంచి గోదావరిఖని వైపు వెళ్తున్న ఆటో ట్రాలీని తనిఖీ చేయగా ₹2.50లక్షల నగదు దొరికినట్లు పోలీసులు తెలిపారు. హుజూరాబాద్ మండలం ధర్మాజీపల్లెకు చెందిన డ్రైవర్ మొగిలి మల్లేశ్ వద్ద ఏలాంటి ఆధారాలు లేకుండా నగదును స్వాధీనం చేసుకుని ఎన్నికల అధికారుల వద్ద జప్తు చేశామని వెల్లడించారు. జగిత్యాల జిల్లా మల్యాల మండల పరిధిలోని రాజారాం గ్రామశివారు పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద చొప్పదండి మండలం మంగళపల్లికి చెందిన వెలుమ సౌజన్య వద్ద ₹4.50లక్షలను పోలీసులు పట్టుకున్నారు. ఆధారాలు చూపకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. మెట్‌పల్లిలో ఓ వాహనంలో తరలిస్తున్న 83 చీరెలను పట్టుకున్నారు. వీటి విలువ ₹15వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



సుల్తానాబాద్ : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా విద్యాధికారి మాదవి

సుల్తానాబాద్, అక్టోబర్ 13 : పాఠశాలల క్రీడోత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జిల్లా స్థాయి అండర్ 14, 17 బాలబాలికల విభాగాల్లో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా విద్యాధికారి మాధవి ప్రారంభించారు. ఈ పోటీల్లో మంథని, పెద్దపల్లి, రామగుండం, సుల్తానాబాద్ జోన్ నుంచి దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి ఈనెల 16న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట గ్రామంలో జరుగనున్న ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నారు. స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు క్రీడాకారులకు ఉచిత భోజనవసతి కల్పించారు. కార్యక్రమంలో డివైఎస్‌ఓ ఎ. సురేష్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి షేక్, ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, మాజీ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, జోన్ కార్యదర్శులు సంధ్యారాణి, మంథని జోన్ కార్యదర్శి మాదురి, రామగుండం జోన్ కార్యదర్శి లక్ష్మన్, పెద్దపల్లి జోన్ కార్యదర్శి కడారి రవి, సుల్తానాబాద్ మండల కార్యదర్శి దాసరి రమేష్, సురేందర్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, తుమ్మ రాజ్‌కుమార్, నర్సయ్య, దూడం సురేష్, జిలాని, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.